# ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

**వెల్దుర్తి, నవంబరు 16 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శిరిగిరిపాడులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. గ్రామాల్లో అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకొని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, అలుగుమల్లి సంజీవరెడ్డి, సర్పంచ్ సంజీవమ్మ, ఎంపీటీసీ అయ్యన్న, రామాంజిరెడ్డి, లచ్చిరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాత్రికేయుల దినోత్సవం

**మాచర్ల, నవంబరు 16 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో బుధవారం పాత్రికేయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రింట్ మీడియా పాత్రికేయులు పురపాలక సంఘ ఆవరణలో మొక్కలను నాటారు. ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి పాత్రికేయులు వారధుల్లా పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యుడు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపీఎంజేఏ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి షేక్ కరిముల్లా, కోశాధికారి ఉదయ్‌కిరణ్, గౌరవ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, చిన్నానాయక్, పాశం వెంకటేష్, డొక్కా రాజేష్ పాల్గొన్నారు.



# మిరప పంటల పరిశీలన

**దుర్గి, నవంబరు 16 ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూరు, పోలేపల్లి గ్రామాల్లో ఉద్యానవన శాఖాధికారి ఎన్ సురేష్ మిరప పంటలను పరిశీలించారు. మిరపను ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. మిరపలో తెల్లనల్లి, తెల్లదోమ, తామర పురుగు, కొమ్మ ఎండు తెగులు తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు,దిలీప్,రాఘవ పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమ నేతలకు ఘన నివాళి

**దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త :** గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పలువురు నేతలకు బుధవారం ఘన నివాళి జరిగింది. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఉద్యమంలో పాల్గొని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ యస్.ఆర్.రంగనాథన్, పాలూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రంథాలయాల స్థాపనకు వారు అందించిన సేవలను కొనియాడారు. గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి మాచర్ల మెర్సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పశు పోషకులకు దాణా పంపిణీ

**దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త :** దుర్గి పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు పోషకులకు బుధవారం దాణా పంపిణీ జరిగింది. పశువులకు బలమైన దాణాను అందించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై పశుదాణాని అందిస్తుందని ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద అన్నారు. 26 బస్తాల పశు దాణాను 70 మంది రైతులకు అందించారు. పచ్చిగడ్డి లేకపోయినా ఈ దాణాను ఉపయోగించి పశువులకు బలమైన ఆహారాన్ని అందించవచ్చన్నారు. ప్రభుత్వం పాడిపరిశ్రమను అభివృద్ధి పరిచేందుకే ఈ పశు దాణా పంపిణీని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ దిలీప్, గ్రామ సర్పంచ్ శాంతరమేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# హిందూ ఫార్మశీలో ఘనంగా కార్తీక సమారాధన మహోత్సవం

**గుంటూరు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థుల భవిష్యత్తు,కళాశాల అభివృద్ధి కొరకు అత్యంత పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా శ్రీలక్ష్మి గణపతి,ధన్వంతరీ,రుద్ర,చండీ నవగ్రహ హోమాలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ,దిపోత్సవం ఘనంగా జరిపినట్లు కళాశాల కమిటీ ఛైర్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదనరావు తెలియజేశారు. విశేషపూజలు,హోమాలను స్థానిక ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి చింతలపాటి వెంకట హరిప్రసాద్ శాస్త్రి,ఆయన బృందం నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల గౌరవాధ్యక్షులు మన్నవ రాధాకృష్ణమూర్తి,ప్రెసిడెంట్ గబ్బిట శివరామకృష్ణప్రసాద్,ఎస్‌వివిఎస్ సోమయాజీ,పాలకమండలి సభ్యులు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన

**తాడేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త :**

తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు ముందుగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వివిధ పాఠశాలలనుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు జూనియర్ మరియు సీనియర్స్ విభాగంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలు నిర్వహించడానికి ముఖ్యఅతిధులుగా ఉపాధ్యాయులు చల్లా రమేష్ బాబు,శ్రీవాణి,రాధిక లు విచ్చేసి ఈ చిత్రలేఖన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని గ్రంధాల అధికారి షేక్ నాగూర్ భాషా వివరించారు.



# 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటు కల్పించేలా చర్యలు

## : కలెక్టర్ లోతేటి శివశంకర్

**చిలకలూరిపేట,నవంబర్16,ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించే విధంగా చర్యలు తీసుకోవటం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ తెలిపారు. రాజ్యాంగంలోని 324 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగిఉండాలని అన్నారు.బుధవారం పట్టణంలోని ఎయంజి డిగ్రి కళాశాల ప్రాంగణంలో స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్)కార్యక్రమాన్ని ఆయన పరిశిలించారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఫారం 6ద్వారి ఓటు హక్కు పొందే విధంగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధనిక, బీద అనే వైషమ్యాలు లేకుండా ఉండే హక్కు ఒక్క ఓటు హక్కు మాత్రమేనని అన్నారు. రాజ్యా ంగం ఇచ్చిన హక్కు ప్రతి పౌరునికి చెందాలన్నారు. ఓటు హక్కును ఏ ఒక్కరూ వదులుకోకూడదని సూచి ంచారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీనుండి అమలులోకి వచ్చిందన్నారు. దానికి ఒక్కరోజు ముందు ఎన్నికల సంఘం ఎర్పడిందన్నారు.ప్రతి సంవ త్సరం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవటం జరుగుతుంన్నారు. చట్టంముందు అందరూ సమానమేనని, రాజ్యాంగం ప్రకారం ప్రాధమిక హక్కు లను కలిగిఉండాలని ఆయన సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష ్పక్షపాతంగా, పారదర్శకంగా, జవాబుదారితనంతో నిర్వహించేందుకు రాజ్యాంగం ప్రకారం ఎన్నికల సంఘం ఎర్పడిందన్నారు. విద్యార్థుల చేత ఓటు



ఎయంజి డిగ్రా కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జిల్లా కలెక్టర్

హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయంలోని బూత్‌లెవల్ అధికారి ద్వారా ఫామ్6ను పూర్తిచేసి ఓటు హక్కు పొందాలన్నారు. అనంతర ం ఎయంజి డిగ్రి కళాశాల విద్యార్థినిలకు కలెక్టర్ మ్యాన్యువల్ ఫారం6 అర్జిలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతబాబు, మండల తహసిల్దార్ జి సుజాత, ఎంయజి సిఎఒ మాశిలామణి, డిగ్రి కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొప్పూడి గ్రామ అభివృద్ధిపై శ్వేతపత్రం విడదల చేయగలరా?

## -నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు సూటి ప్రశ్న

**చిలకలూరిపేట,నవంబర్16,ప్రభాతవార్త:** బొప్పూడి గ్రామ అభివృద్ధిపై శ్వేతపత్రం విడదల చేయగలరా అని నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అంబటి సోంబాబుబుధవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధికారపార్టీ నాయకులను ప్రశ్నించారు. బొప్పూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయంలోఎంత అభివృద్ధి చేశామో మేము చెపుతాం, ఇప్పుడు వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా అని ప్రశ్నించారు. ముస్లిం ఓటు బ్యాంక్‌తో గ్రామంలో గెలిచిన వారికి షాధీఖానా కట్టాలనే ఆలోచన ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు.ప్రత్తిపాటి మంత్రిగా ఉన్నప్పుడు గ్రామానికి చెందిన గుంటు మస్తానయ్య ద్వారా ఆయనకు చెందిన 24 సెంట్లు స్థలం ఉచితంగా షాదీఖానాకు ఇప్పించటమే కాకుండా రూ25 లక్షల రూపాయిలు నిధులుమంజూరు చేయించి షాదీఖానా కట్టటం జరిగిందన్నారు. ఆ షాదీఖానా పూర్తిచేయటానికి మంత్రి రూ 45లక్షలు మంజూరు చేశారని అవాస్తవాలు వైసిపి నాయకులు చెప్తున్నారని ఆరోపించారు. ఆ నిధులు మంజూరు చేయించి షాదీఖానా పూర్తిచేస్తే మేము కూడా సంతోషపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ముస్లింల కోసంఎవరు ఏమిచేశారో చర్చకు మేము సిద్ధమని మీరుకూడా సిద్ధమేనా అని ఆయన ప్రశ్నించారు.



# స్పందనలో వచ్చిన అర్జీల అధారంగా విచారణ నిర్వహించిన కలెక్టర్

**యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త :**

స్పందనలో వచ్చిన అర్జీల అధారంగా యడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శకంర్ లోతేటి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం విచారణ నిర్వహించారు. మండల పరిధిలోని సొలస గ్రామం భూ వివాదాలకు సంబంధించి ఇరు వర్గాలతో సమస్య పరిష్కారానికి చర్చలు నిర్వహించారు. 2006-2007 సంవత్సరంలో 23మంది చెంచులకు 16.7 ఎకరాల భూమిని



ప్రభుత్వం అందించింది. అయితే కొంత మంది చెంచులు ఈ భూమిని అమ్మినట్టుగా కొనుక్కున్నవారు గత నాలుగు సంవత్సరాల నుంచి అసలు పట్టాదారులను సాగు చేయ నియ్యలేదు. దీంతో వివాదం ముదిరి పలుమార్లు స్పందనలో ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ ఈ భూములను పొందిన వారికి అమ్ముకోవడానికి వీలు లేదని కాబట్టి కొనుక్కున్న వాళ్లు మధ్య మార్గంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అయితే భూములను కొనుక్కున్న వాళ్లు 30 రోజులు వ్యవధి కావాలని తమ పెద్దలతో చర్చించి సమావేశం మరల నిర్వహించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డిసెంబర్ 7వ తేదిన అందరి సమక్ష ంలో మరలా సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. సమస్య పరిష్కారానికి ఇరువరా ్గలు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి శేషి రెడ్డి, మండల రెవెన్యూ అధికారి నాగమల్లేశ్వరరావు, మండల పరిషత్ అధికారి హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథ పఠనం ద్వారా విద్యార్థుల మేధోశక్తి పెంపొందుతుంది

**యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త :** నిత్యం విద్యార్థులు కొంత సమయాన్ని కేటాయించుకొని ప్రముఖుల జీవిత చరిత్ర మరియు విలువైన గ్రంథాలను నిత్యం పఠించితే విద్యార్థులలో మేధోశక్తి పెంపొందుతుందని, తద్వారా వారికి విలువైన సమాచారం తెల్సుకోగలుగుతారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 55వ గ్రంథాలయ వారోత్సవాలను బుధవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారోత్సవాలలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులతో అయన కాసేపు ముచ్చటించారు. అనంతరం ప్రముఖులు డాక్టర్ యస్ అర్ రంగనాధన్, పాతూరి నాగభూషణం, అయన్‌లకి వెంకటరమణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రందాలయ వారోత్సవాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేసి ఘనంగా నిర్వహించాలని, రోజు వారీ కార్యక్రమాలపై నిర్వాహకులకు తగుసూచనలు అందజేసారు. అయనతోపాటు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదరి ్శ పి శ్రీనివాసరెడ్డి, గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ, స్థానిక గ్రంధాలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ హనుమంతరావు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరిలో కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

## --నవంబర్ 15నుంచి డిసెంబర్ 5వరకు ఇంటింటి సర్వే

**మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త :**

మంగళగిరిలో ఈనెల 15వ తేది నుండి డిసెంబర్ 5వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంగళగిరి గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గీతా పద్మజ తెలిపారు.కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ రమ్య,డాక్టర్ వహీదా,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డి.జోసెఫ్,ఆశావర్కర్లు,వాలంటీర్లు,ఏఎన్ఎంలు ప్రతిరోజు ఇంటింటికి తిరిగి కుష్టువ్యాధి లక్షణాలు చర్మంపై పాలిపోయి ఉండే మచ్చలను గుర్తించి నివారణ చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఉదయం 7నుంచి 11గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కుష్టు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ డి.జోసఫ్ కోరారు.

# నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలి

## : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 16,ప్రభాతవార్త**

నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పర్యటనలో భాగంగా బుధవారం ఆయన 25వ డివిజన్ పరిధి లోని సీతారామపురం ప్రాంతంలోని పలు వీధుల్లో పారిశుద్ధ్యం,అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల మస్తరు విధానాన్ని పరిశీలించారు.

అన్నదాన సమాజం రోడ్డుతో పాటు పలు వీధులలో స్థానికులకు మంచి నీటి సరఫరా విధానం,ప్రతి రోజు చెత్తను సేకరించడం,డ్రెయిన్స్ శుభ్రపర్చటానికి సిబ్బంది వస్తోందీ లేనిదీ అడిగి తెలుసుకొని ఎవ్వరు కూడ చెత్తను విచ్చలవిడిగా వీధులందు,డ్రెయిన్‌లలో వేయకుండా చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రమే అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కొన్ని డివిజన్‌లలో ఇంటింటి చెత్త సేకరణ విధానం,డ్రెయిన్లలో మురుగునీటి పారుదల తీరును పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. డ్రెయిన్‌లలో నీటి పారుదలకు అడ్డంగా ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పబ్లిక్ హెల్త్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాపేట లో గురుకుల పాఠశాలలో మంత్రి రజనీ ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట,నవంబర్16,ప్రభాతవార్త:** మండలంలోని రాజాపేట గ్రామంలో గురుకుల పాఠశాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా



రాజాపేట గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజన సదుపాయాలను వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నర సంవత్సరాలుగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాల గురించివివరించారు. అదేవిధంగా ఈ కాలంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందిన లబ్దిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఇంటి యజమానులకు అందచేశారు. అన్ని విధాలఅన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉంటున్న జగనన్నను ఆదరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, తహసిల్దార్ జి సుజాత, వైసిపి నాయకులు, గ్రామ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో ముందుకెళితే విజయం ఖాయం

## - పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి సమద్‌ఖాన్

**చిలకలూరిపేట,నవంబర్16,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలకు ఇప్పటినుంచే మంచి ప్రణాళికతో ముందుకు వెళితే విజయం మనదేనని టిడిపి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సమద్‌ఖాన్ అనా ్నరు. బుధవారం పార్టీ కార్యాలయంలో క్లష్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్‌లెవల్ ఇంచార్జిలతో ఎర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో 6నుంచి 11 వార్డువరకు, 19వవార్డు అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్యనాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా,ఐటిడిపి రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి మారెళ్ల అప్పారావులు ప్రసంగించారు.



# ఉపాధి పథకంపై ఎమ్డీఒ సమీక్ష

**నాదెండ్ల,నవంబర్16,ప్రభాతవార్త:** నాదెండ్లలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా నాదెండ్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంక్రింద జరుగుతున్న పనులపై యంపిడిఒ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పథకంలో పనిచేస్తున్న అధికారులు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

## : ఛైర్మన్ బత్తుల దేవానంద్

**చిలకలూరిపేట,నవంబర్16, ప్రభాతవార్త:** గ్రంధాలయాల అభివృద్ధికోసం ప్రభుత్వం ఇతోధికంగా ఖర్చుచేస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో జరుగుచున్న జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా 3వరోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాలలో శతక పద్యాలపోటి నిర్వహించారు. వివిధ పాఠశాలలనుంచి150మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జ్ఞానేశ్వరి సొసైటి ఛైర్మన్ దాసరి చిట్టిబాబు,గేరా యేకోబు, డాక్టర్ పివి సుబ్బారావు, చుక్కా విన్సెంట్‌పాల్, దార్ల బుజ్జిబాబు, గ్రంధాలయ ఇంచార్జి అధికారి నాగూల్‌మీరావలి, వీర్రాజు, సరోజని, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త :**

55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళగిరి శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రత్నబాబు పాల్గొని ప్రసంగించారు.గ్రంధాలయం యొక్క ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రలితాలపై అవగాహన కల్పించి పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్ డాక్టర్ ఎన్ ఆనందరావు,గోవర్ధన్ రావు,సీకే జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గ్రంధాలయ సిబ్బంది,పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



